క్లుప్తంగా

వైద్య, విజ్ఞాన సదస్సు విజయవంతం

నారాయణపేట రూరల్: స్థానిక శ్రీసత్యనారాయణస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన వైద్యవిజ్ఞన సదస్సు విజయవంతమైంది. బాలాజి న్యూరో ఆస్పత్రి వైద్యులు డాక్టర్ శ్రీకాంత్, అనిల్, అఖిల్ ముఖ్యఅతిథులుగా హాజరై ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్చారు. పక్షవాతం, నరాల వ్యాధులకు సంబంధించి నివారణ విషయాలను తెలియజేశారు. రోగులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో శివారెడ్డి, రఘు, నారాయణ, గిరి, సత్యకుమార్, నవిత, నాగమణి, నర్సింగ్, జమీర్‌పాషా, వెంకట్రాములు, ఖాసీం, హుస్సేన్‌పాషా, చింతలయ్య పాల్గొన్నారు.

ఉపాధిపనులపై గ్రామసభ



ధన్వాడ: మండలంలోని గోటూర్ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం 13వ విడత ఉపాధిహామీ పనులపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఉపాధిహామీలో జరిగిన పనులపై ఆడిట్ నిర్వహించారు. జరిగిన పనుల వివరాలు సభలో వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకట్‌రెడ్డి, అంజనేయులు, వార్డుసభ్యులు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

సంస్మరణ సభపోస్టర్ ఆవిష్కరణ



కోస్గి: ఈ నెల 13న కోడంగల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న గద్దర్ సంస్మరణ సభపోస్టర్‌ను స్థానిక శివాజీచౌరస్తాలోని పలు సంఘాల నాయకులు ఆవిష్కరించారు. సభకు అన్నివర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, మహేష్, వెంకటేష్, పోతిరెడ్డిపల్లి సాయిలు, నర్సింహులుతోపాటు పలువురు పాల్గొన్నారు.

నేడు ప్రజా సమస్యలపై పాదయాత్ర

దామరగిద్ద: రహదారి అభివృద్ధి, ప్రజాసంక్షేమ పథకాల అమలులో నెలకొన్న సమస్యలపై అఖిల పక్షనాయకుల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 11గంటలకు పాదయాత్ర ప్రారంభించనున్నట్లు మోహన్‌రాజ్ తెలిపారు. కర్ణాటక సరిహద్దులోని ఉల్లిగుండం ప్రధాన రహదారి నుంచి కాస్‌కుర్తి, మల్‌రెడ్డిపల్లి గ్రామం వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. అన్నాసాగర్, నర్సాపూర్, లోకూర్తి, మల్‌రెడ్డిపల్లి గ్రామాలు వేసి బీటీరోడ్డు ఏడాది పూర్తి కాకుండానే పాడైందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, సీపీఎం, పార్టీల నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొననున్నట్లు తెలిపారు.

వైభవంగా పూర్ణాహుతి

మక్తల్: పట్టణంలోని దయానంద విద్యామందిరంలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం ఆవరణలో భక్తిశ్రద్ధలతో పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. దంపతులు కూర్చొని హోమం జరిపారు. ఈ సందర్భంగా సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరారు. కార్యక్రమంలో పూజారి తిప్పయ్యస్వామి, ఎంపీటీసీ సభ్యుడు బాల్‌రాంరెడ్డి, రవికుమార్, నర్సింహారెడ్డి, హెచ్ఎం కర్ని లక్ష్మి, శేషగిరి, తిమ్మన్న, భీమేష్, కనకప్ప, రాంచరణ్, శ్రీలత, మహేష్, నాగవేణి, భవనేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన పెంకుటిల్లు



దామరగిద్ద: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మండల కేంద్రంలోని శివాజీ నగర్‌లో ఊదరి మంగమ్మకు చెందిన పెంకుటిల్లుపై కప్పు కూలిపడింది. శనివారం రాత్రి తన ఇద్దరు పిల్లలతో కలిసి నిద్రిస్తున్న సమయంలో ఓ వైపు కూలిపడింది. దీంతో స్వల్పగాయాలతో బయటపడ్డారు. బాధిత కుటుంబానికి ఆదుకోవాలని, స్థానిక సర్పంచ్ స్పందించి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి చొరవతో ఇల్లుమంజూరు చేయాలని కాలనీవాసులు కోరారు.

నెమలిని కాపాడిన యువకులు

నర్వ: మండలంలోని లంకాల్‌లోకి జాతీయపక్షి నెమలి ఆదివారం ఉదయం రావడంతో కుక్కలు వెంబడించాయని ఎస్ఐ సీహెచ్ కురుమయ్య తెలిపారు. దీంతో గ్రామ యువకులు దాన్నికాపాడి పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారన్నారు. సమాచారం తెలుసుకున్న అటవీశాఖ అధికారి నవీన్, స్థానిక పోలీస్‌స్టేషన్‌కు రావడంతో ఆయనకు నెమలిని అప్పగించామని ఎస్ఐ తెలిపారు. నెమలిని కాపాడిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే ప్రమాదాల నివారణ

- వినాయక మండపాల వద్ద జాగ్రత్తగా వ్యవహరించాలి
- సొంత విద్యుత్ పనులు అనర్థాలు
- నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు



ప్రతిష్ఠాపనకు సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

మాగనూర్: వినాయక నవరాత్రోత్సవాలు ఈనెల 18నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా మండపాల వద్ద అప్రమత్తత అవసరం. ఏ కొంత నిర్లక్ష్యం వహించినా ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంది. మండపాల అలంకరణ మొదలు నిమజ్జనం వరకు జాగ్రత్తగా వ్యవహరించకపోతే ప్రమాదాలు జరిగే ఆస్కారం లేకపోలేదు. మండపాల నిర్వాహకులు జాగ్రత్తగా ఉంటే ప్రమాదాల నుంచి బయటపడొచ్చు. ప్రస్తుతం ఎక్కడ చూసినా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలుచోట్ల విద్యుత్ తీగలు వేలాడడం, ఎర్తింగ్‌వైర్లకు సైతం విద్యుత్ సరఫరా అయ్యే అవకాశముంది.

పాటించాల్సిన జాగ్రత్తలు..

- వినాయక మండపాల వద్ద విద్యుత్ పనులను జాగ్రత్తగా పరిశీలించి నిర్వాహించాలి. స్తంభాల లైన్‌ల కింద మండపాలు ఉంటే ఎప్పటికప్పుడు విద్యుత్ తీగలను పరిశీలించాలి.
- విద్యుత్ కనెక్షన్‌లు మండపాలకు తీసుకెళ్లే సమయంలో బోర్డు, మేయిన్‌స్విచ్, ఫీజ్ ఉపయోగించాలి.
- విద్యుత్ సరఫరాను తీసుకెళ్లే తీగలు సాధ్యమైనంత అతుకులు లేకుండా చూడాలి. అతుకులు నీటిలో తడిసిన ప్రమాదాలు వచ్చే అవకాశం ఉంది.
- మండపాలు ఊరేగింపునకు ఉపయోగించే వైరును నాణ్యత ఉన్న కంపెనీల నుంచే ఎంపిక చేసుకోవడం ఉత్తమం.
- అలంకరణకు వాడే లైట్లు, ఇతర లైట్ల వైరింగ్ నేల నుంచి కనీసం ఏడు అడుగుల ఎత్తులో ఉండేలా చూడాలి.
- చిన్నపిల్లలను విద్యుత్‌లైన్‌లు, స్తంభాలకు దగ్గరకు రానివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మెయిన్ స్విచ్‌బోర్డు వద్ద రబ్బరు మ్యాట్, అగ్ని ప్రమాద నిరోధకాలు అందుబాటులో ఉంచుకోవాలి.
- నిమజ్జన శోభాయాత్రలో రద్దీ ప్రాంతాల్లో అనుభవం ఉన్న ఎలక్ట్రీషియన్ దగ్గర ఉంటే మంచిది.
- నిమజ్జన శోభాయాత్రలో కండీషన్ ఉన్న వాహనాలనే వాడాలి.
- ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రాజెక్టులు, చెరువులు, నదులు నీటితో నిండుగా ఉన్నాయి. చీకటి పడే సమయానికి ముందే నిమజ్జనాలు జరిగేలా చూడాలి.
- చెరువులు, వాగులు, ప్రాజెక్టులు ఇలా నిమజ్జనం చేసే ప్రాంతాల్లో రాత్రి చేయాలి. విద్యుత్ వెలుగులు మధ్య నిమజ్జనం చేయాలి.
- ఎక్కువ నీటిలోకి వెళ్లకుండా ఒడ్డునుంచే నిమజ్జనం చేయాలి.

ప్రశాంతంగా జరుపుకోవాలి..



వినాయక ఉత్సాలను ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి ప్రశాంత వాతావరణంలో పండుగను జరుపుకోవాలి. ఎలాంటి అవంఛనీయ సంఘటనలు జరిగిన ఆ యొక్క ఉత్సవ కమిటీ సభ్యులదే పూర్తి బాధ్యతగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఎట్టి పరిస్థితితుల్లోను డీజేలకు అనుమతి లేదు.

– మల్లేష్, ఎస్ఐ మాగనూర్

చలాన్ చెల్లించాలి..

మండపాల వద్ద విద్యుత్ కనెక్షన్‌ల కోసం 250 వాట్స్‌కు రూ. 500, 250 నుంచి500 వాట్స్‌కు రూ. 1000, 500 వాట్స్‌పై బడి ఉంటే రూ. 1500 చెల్లించాల్సి ఉంటుంది. మండపాల వారు సొంతగా కనెక్షన్‌లు తీసుకోవడం నేరం. ముఖ్యంగా విద్యుత్ పనులు సొంతంగా చేసుకోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది.

– దేవెందర్, విద్యుత్ ఏఈ మాగనూర్

బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పలువురు దరఖాస్తు

నారాయణపేట: పేట నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరుతూ ఆదివారం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యయాదవ్ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఆయన ప్రస్తుతం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా, దామరగిద్ద, మరికల్ మండలాల ఇన్‌చార్జిగా పార్టీలో క్రీయాశీల కార్యకర్తగా పనిచేస్తున్నారు.

కొడంగల్ నుంచి పోటీకి భార్యాభర్తలు..

మద్దూరు: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీచేసేందుకు కొడంగల్ నియోజకవర్గం నుంచి తమకు అవకాశం కల్పించాలంటూ మద్దూరు మండలంలోని రెనివట్ల గ్రామ సర్పంచ్ భవాని, ఆమె భర్త బీజేపీ మండలాధ్యక్షుడు శంకర్ ఆదివారం హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

మక్తల్ నుంచి..

మక్తల్: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరపున పోటిచేసేందుకు ఎమ్మెల్యే టికెట్ కోసం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొండయ్య దరఖాస్తు చేసుకున్నారు. అలాగే మున్సిపల్ చైర్‌పర్సన్ పావని, ఎంపీటీసీ మాజీ సభ్యుడు వెంకట్‌రాములు హైదరాబాద్‌లో దరఖాస్తు చేసుకున్నారు.

ఆక్రమణల తొలగింపునకు అడ్డంకులు

మక్తల్: మక్తల్ మార్కెట్ యార్డు పరిధిల్లో సర్వే నంబర్ 44లో సంగంబండ రోడ్డును ఆక్రమించి అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన డబ్బాల తొలగింపులో మళ్లీ అడ్డంకులు ఎదురయ్యాయి. ఆదివారం డబ్బాలను తొలగించాలని మార్కెట్ కార్యదర్శి చంద్రశేకర్ సదరు యాజమానులను ఆదేశించగా.. తాము ఇప్పుడే తొలగించలేమని, సమయం కావాలంటూ మొండికేయడంతో ఇరువురి మధ్య మాటల యుద్ధం నెలకొంది. దీంతో కొందరు నాయకులు జోక్యం చేసుకొని మరో రెండు రోజులు సమయం ఇవ్వాలని కోరారు. ఈ నెల 13న మక్తల్‌కు మంత్రులు రానుండడం, మార్కెట్ భవనం ప్రారంభోత్సవం దృష్ట్యా అనుమతి లేకుండా డబ్బాలను తొలగించాలని అధికారులు ఆదేశించారు. ఆక్రమణల తొలగింపునకు స్థానిక పోలీసుల సహకారం అవసరమని చెప్పినా.. పోలీసుల నుంచి స్పందన రాలేదు. డబ్బాల యజమానులకు కొందరు నాయకుల అండదండలు ఉండటంతో మార్కెట్ అధికారులు సైతం ఏమీ అనలేని స్థి తిలో ఉన్నారు. మొత్తంగా ఈ ఆక్రమణల తొలగింపు అధికారులకు తలనొప్పిగా మారింది.

కొనసాగుతున్న రిలేదీక్షలు

కోయిల్‌కొండ: గార్లపహాడ్‌ను మండల కేంద్రంగా ప్రకటించాలని ఆదివారం 231వ రోజు రిలేదీక్షలు కొనసాగాయి. సాధనసమితి కోకన్వీనర్ వెంకట్రామిరెడ్డి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌వర్ధన్ లేని లోటు తీర్చలేనిది



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌వర్ధన్ అకాల మరణం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ, రతంగపాండురెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం నిర్వహించిన సంతాపసభలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని చెప్పారు. ప్రభాకర్‌వర్ధన్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కుల సంఘం అభ్యున్నతికి, యువత చైతన్యానికి కృషిచేశారని కొనియాడారు.

చిట్టెం హయాంలోనే అభివృద్ధి



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కృష్ణా: నియోజకవర్గం చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మ్మెల్యేగా ఉన్న సమయంలోనే అన్నిరకాలుగా అభివృద్ధి జరిగిందని మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు, గుడెబల్లూర్ మాజీ సర్పంచ్ అంబ్రేష్ అన్నారు. ఆదివారం మండలంలోని గుడెబల్లూర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా, అన్నిపార్టీల వ్యక్తులకు పనులు చేయడంతోపాటు ప్రతిరోజూ ప్రజల్లో ఉంటూ అభివృద్ధి చేస్తున్నాడన్నారు. అదే విధంగా కొత్త మండలాలతోపాటు గ్రామాల్లో తాగు, సాగునీటినందించి, విద్య, వైద్యసదుపాయాలను కల్పించిన ఏకైక నాయకుడన్నారు. ఎమ్మెల్యే చిట్టెం కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోనిపాటి వెంకటేష్, మురహర్‌దొడ్డి రవి, తిమ్మురాజ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిట్టెంపై నిందలు వేస్తే సహించేది లేదు..

ధన్వాడ: మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డిపై కొంతమంది కావాలని పనిగట్టుకుని అసత్య ప్రచారాలు చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు శివరెడ్డి, జుట్ల సత్యనారాయణ, శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. నియోజికవర్గ ప్రజలకోసం వివిధ అభివృద్ధి పనులను చేశారని, ప్రజలు ఈసారి భారీ మెజార్టీతో గెలిపిస్తారన్నారు.

సమగ్రశిక్ష ఉద్యోగుల నిరసన



కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తంచేస్తున్న ఉద్యోగులు

నారాయణపేట రూరల్: సమగ్రశిక్ష ఉద్యోగులు ఆరో రోజు తమ నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని వివేకానంద మున్సిపల్‌పార్క్ వద్ద ఆదివారం రిలేదీక్షలలో భాగంగా కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేయడంతోపాటు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వశిక్ష ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని కోరారు. వెట్టి చాకిరికి స్వస్తిపలికి ఉద్యోగభద్రత కల్పించాలన్నారు. సర్వీస్‌ను రెగ్యులర్‌చేసి తమ కుటుంబాలకు ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఎల్లాగౌడ్, అల్తాఫ్ హుస్సేన్, నారాయణపవర్, కృష్ణారెడ్డి, రాజశేఖర్, మహిపాల్, రవిప్రకాష్, ఆరీఫ్‌అహ్మద్, కరీష్మ, రాజు, సురేష్, ధర్మారెడ్డి, కాళప్ప, మధు, సుగుణ, అరుణ, వరలక్ష్మి, వనిత, రాజేశ్వరీ, యుగందర్, నవీన్ పాల్గొన్నారు.

బీఎస్పీ బలోపేతానికి కృషి



బీఎస్పీ జెండాను ఎగురవేస్తున్న లక్ష్మీనారాయణ

నర్వ: రాబోయే ఎన్నికలకు బీఎస్పీని గ్రామాల్లో బలోపేతం చేసేందుకు కార్యకర్తలు కృషిచేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో బీఎస్పీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో బీఎస్పీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అర్జున్ రాజ్, మండల అధ్యక్షుడు పుత్రసేనా, నాయకులు ఆంజనేయులు, రమేష్, కురుమన్న, శ్రీనివాసులు, నర్సింహులు, చెన్నప్ప, శరత్‌బాబు, దండుబాలు, ఆయా గ్రామాల బీఎస్పీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా మద్దిలేశ్వరి మాత జాతర



అమ్మవారి ఆలయం వద్ద భక్తుల రద్దీ

నారాయణపేట: మండలంలోని చిన్నజట్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మద్దిలేశ్వరి మాత జాతర వేడుకలను కనులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు పంచామృతాభిషకం, పసుపు, కుంకుమ అర్చనలు, ప్రత్యేక పూజలు చేపట్టారు. అంతకుముందు గ్రామంలో అమ్మవారి పల్లకిసేవను భక్తులు భజనలతో ఊరేగింపు చేపట్టారు. అమ్మవారికి అన్నంతో కూడిన కుంభంతో నైవేద్యం సమర్పించి మహామంగళహరతినిచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. పద్మశాలి సంఘం కార్యకర్తలు, సభ్యులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి



మాగనూర్‌లో చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మాగనూర్: మండలంలోని ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించకుని రజక సంఘం నాయకులు బస్టాండ్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ.. పోరాట యోధురాలు చాకలి ఐలమ్మస్ఫూర్తితో రజక సంఘం ముందుకు సాగాలని అన్నారు. కూలీ రైతుల భూమికోసం పోరాడి, తెలంగాణ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక, వీర వనిత అని కొనియడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజు, ఎంపీపీ శ్యామలమ్మ, మాజీ సర్పంచ్ ఆనంద్‌గౌడ్, ఉప సర్పంచ్ సుధా, వివిధ పార్టీల నాయకులు అంజనేయులు, కృష్ణయ్య, అశోక్‌గౌడ్, శ్రీనివాసులు, వాబయ్య, అభిలాష్, నవీన్‌కుమార్, మహదేవ్, వెంకటేష్, తాయప్ప, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: భూమి కోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తికోసం పోరాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సంజన్న అన్నారు. ఆదివారం మండలంలోని చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘంతోపాటు బీఆర్ఎస్ నాయకులు ఆమె కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ జయరాములుశెట్టి, వైస్ ఎంపీపీ వీణావతి, విండో వైస్‌చైర్మన్ లక్ష్మన్న, నాయకులు కిరణ్‌ప్రకాష్‌రెడ్డి, దండు అయ్యప్ప, డా.శంకర్, రజకసంఘం నాయకులు జగన్నాథం, బుచ్చన్న, బొజ్జన్న, లంకాల్ అంజి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



కోస్గిలో..

మరికల్: మండలంలో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మరికల్, ఎలిగండ్ల, తీలేర్ గ్రామాల్లో ఆదివారం ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో బుచ్చప్ప, చిన్నబాలు, శేఖర్, మోహన్, నర్సింహులు, తిమ్మన్నలు పాల్గొన్నారు.

మద్దూరు: మద్దూరు, కొత్తపల్లి మండల కేంద్రాల్లో ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మద్దూరులోని అతిథిగృహం ఆవరణలో సీపీఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కొత్తపల్లిలో వివిధపార్టీల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె ఆశయాల సాధనకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి అశోక్, ప్రజాసంఘాల నాయకులు హన్మంతు, కృష్ణ, శ్రీనివాస్, చెన్నప్ప, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాటం చేద్దామని సీపీఎం మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాములు, జోషి, వెంకటప్ప పాల్గొన్నారు.

కృష్ణా: మండలంలోని ఆదివారం చాకలి ఐలమ్మ వర్ధంతిని పురష్కరించకుని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రజకసంఘం మండల అధ్యక్షుడు శంకర్ మాట్లాడుతూ.. పోరాట యోధురాలు చాకలి ఐలమ్మస్ఫూర్తితో యువత ఆదర్శంగా తీసుకొని ఆశయాలను కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మల్లమ్మ, శివరాజ్, మహాదేవ్, నాగేంద్ర, నర్సింహ, రవి, శంకర్ పాల్గొన్నారు.

మక్తల్: చాకలి ఐలమ్మవర్ధంతిని పురష్కరించుకుని ఆదివారం పట్టణంలో ట్యాంక్‌బండ్ వద్ద ఐలమ్మ విగ్రహా ప్రతిష్ఠాపనకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోన్‌రెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ తొలిదశ ఉద్యమంలో ఐలమ్మ పోసించిన పాత్రను, ఆమె పోరాట పతిమను మరోమారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్యవర్గసభ్యుడు కొండయ్య, చైర్‌పర్సన్ పావనీ, అర్బన్ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, శేఖర్, రామలింగం, మహిపాల్‌రెడ్డి, కిరణ్, ప్రకాష్‌రెడ్డి, నర్సింహులు, మూర్తి, హన్మంతు, రాజు, శ్రీను, వెంకటేష్, కురుమూర్తి, తాయప్ప, పాండు, లక్ష్మన్, జే.నర్సింహులు, చిన్నన్న, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: తెలంగాణ కోసం సాయుధ పోరాటం చేసిన చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక శివాజీ చౌరస్తాలో ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు దస్తయ్య, సభ్యులు ఎల్లప్ప, శేఖర్, నారాయణ, శంకర్, బస్వరాజ్, కృష్ణయ్య, ఈశ్వరయ్య, రఘు, శ్రీనివాస్, నర్సింహులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మద్దూరులో..



కృష్ణాలో..



దామరగిద్దలో..

అలరించిన హరికథ కాలక్షేపం



నాట్య ప్రదర్శన

మద్దూరు: మండల కేంద్రంలోని పాతబస్టాండ్ ఆంజనేయస్వామి ఉత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన హరికథ కాలక్షేపం అహుతులను అలరించాయి. నాగర్‌కర్నూల్‌కు చెందిన శ్రీ పద్మాలయాచార్యులు 'శ్రీ వేంకటేశ్వర కల్యాణం' అనే ఘటాన్ని హరికథ ద్వారా వినిపించారు. ఆలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ప్రవచన వేదిక వద్ద హరికథను చెప్పారు. ఈ సందర్భంగా హిందుధర్మాన్ని పాటించాలని సూచించారు. అంతకుముందు మహబూబ్‌నగర్‌కు చెందిన నాగసాయి, వైష్ణవి కూచిపూడి నాట్యప్రదర్శన నిర్వహించారు.

దేవరి మల్లప్పను విమర్శించడం తగదు

మక్తల్: రాష్ట్ర బ్రీడ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవరి మల్లప్పను బీఆర్ఎస్ నాయకులు విమర్శించడం తగదని రాష్ట్ర కుర్వ మాదాసి, మాదారి సంఘం వ్యవస్థాపకుడు రంగన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరాజు, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ సాయిబాబా అన్నారు. ఆదివారం వారు స్థానిక విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రామలింగం తన వయస్సుకు తగినట్లుగా మాట్లాడాలన్నారు. కుర్వ కులస్తులను చిన్నచూపు చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. వెంకన్న, కుర్వలింగం, శరణప్ప, రాజప్ప, లింగప్ప, కుర్వ ఆశప్ప తదితరులు పాల్గొన్నారు.